క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి



క్రీడాదుస్తులు పంపిణీ చేసిన అసోసియేషన్ జిల్లా కార్యదర్శి దాసరి సుధీర్

కర్నూలు (టౌన్): ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అనంతపురం పట్టణంలో నిర్వహిస్తున్న 14వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాలికల హాకీ పోటీల్లో సత్తా చాటాలని హాకీ కర్నూలు అసోసియేషన్ కార్యదర్శి దాసరి సుధీర్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర పోటీల్లో పాల్గొనే జట్టును ఆయన ప్రకటించారు. జట్టులో శిరీషా, రాజేశ్వరి, అనిత, శ్రీలక్ష్మి, మౌనిక, మాలతి, మధుమతి, మమత, యామిని, ధనుష, ఆలియా, జెరుషా, శ్రీ పూజిత, శ్రీవల్లి ఉన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి



చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేసిన ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు

కర్నూలు (టౌన్): ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమం తప్పకుండా సాధన చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదని జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు సూచించారు. ఆదివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా సిటీ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. కరాటేతో ఆరోగ్యం, ఆత్మస్థైర్యం, విద్యార్థినీ, విద్యార్థుల్లో చురుకుదనం అలవడుతుందన్నారు. అనంతరం బెల్టులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ఏపీ కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కోల ప్రతాప్, కరాటే మాస్టర్ ప్రణీత్, బాలాజీ పాల్గొన్నారు.

కళాకారులకు అండగా ఉంటాం



సన్మానం అందుకుంటున్న నాట్య గురువులు, చిత్రంలో నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులు

కర్నూలు కల్చరల్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో నిర్వహించిన దేశభక్తి గీతాల ఆలాపన, దేశభక్తి గీతాల నృత్య ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. నాట్యగురువులు కేవీ భార్గవ్‌కుమార్, రోహిత్, తేజ, ప్రదీప్, నారాయణ స్వామి, నీరజ, కరీముల్లా ఆధ్వర్యంలో వారి శిష్య బృందాలు ప్రదర్శించిన నృత్యాలు అద్భుతంగా సాగాయి. ఈ సందర్భంగా టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తిఓబులయ్య మాట్లాడుతూ.. ఇకపై కర్నూలు కళాకారుల వేదికగా కళాక్షేత్రం ఉంటుందన్నారు. కర్నూలు కళాకారుల ప్రదర్శనలకు అవకాశం కల్పిస్తామన్నారు. అంతకుముందు రచయిత కెంగార మోహన్ కళాక్షేత్రం కార్యదర్శి మహ్మద్ మియ్యా జ్యోతి ప్రజ్వనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాక్షేత్రం సభ్యులు రాజారత్నం, క్రిష్టఫర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ కన్వీనర్లుగా ఇ.పాండురంగయ్య, చంద్రకంటి మద్దయ్య వ్యవహరించారు.

నేడు నగరంలో విద్యుత్ కోతలు

కర్నూలు న్యూసిటీ: కల్లూరు ఇండస్ట్రియల్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్న కారణంగా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ శేషాద్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఆ సబ్‌స్టేషన్ పరిధిలోని కల్లూరు ఎస్టేట్, ముజఫర్ నగర్, విఠల్ నగర్, ఆదిత్య నగర్, పోలీస్ కాలనీ, నాగిరెడ్డి నగర్, షరీఫ్ నగర్, రామచంద్ర నగర్, కస్తూరి నగర్, గుత్తి పెట్రోల్ బంక్ ఏరియా, వెంకటాద్రి నగర్, శ్రీరామ కాలనీలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వెల్లడించారు.

బంజరు భూముల్లోనూ పంటల సాగు సాధ్యమే

కర్నూలు(అగ్రికల్చర్): బంజరు భూముల్లో తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే, వాటిలో ఉత్పాదకతను పెంచుకోవచ్చని ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత తెలిపారు. ప్రధానంగా చవుడు నేలలను బాగు చేసుకోవడానికి పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆదివారం కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ సమావేశ మందిరంలో దేశీ డిప్లొమా కోర్సు కింద ఇన్‌పుట్ డీలర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డీపీపీ పాల్గొని చవుడు నేలలను బాగు చేసుకోవడానికి తగిన సూచనలు ఇచ్చారు. బనవాసి కేవీకే శాస్త్రవేత్త శిరీష, విశ్రాంత జేడీఏ జయచంద్ర మాట్లాడారు. వివిధ మండలాల ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.



కలెక్టర్ బంగ్లాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా



కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రదర్శన



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ సైనికుల సంఘం నాయకులు



కలెక్టరేట్‌పై జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జేసీ డాక్టర్ బి.నవ్య

రాజ్యాంగ స్ఫూర్తి.. చైతన్య దీప్తి

కర్నూలు(సెంట్రల్): స్వాతంత్య్ర ఫలాలను పేదలకు అందించే బాధ్యతను అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ పి.రంజిత్‌బాషా సూచించారు. ఆదివారం ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను అధికారులు ఆవిష్కరించి మహనీయులను స్మరించుకున్నారు. కలెక్టర్ పి.రంజిత్‌బాషా తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయని, అవి పేదలకు అందినప్పుడే నిజమైన అభివృద్ధి అన్నారు. ప్రతి ఒక్కరికీ ఆహారం, విద్య, వైద్యం, ఇళ్లు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే కలెక్టరేట్ పైన జేసీ డాక్టర్ బి.నవ్య జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలకు రిపబ్లిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జేసీ నవ్య తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో జాతీయ జెండాను డీడీ జయమ్మ ఎగురవేశారు. ఆర్‌డీఓ కార్యాలయ ఆవరణలో ఆర్‌డీఓ సందీప్‌కుమార్ జాతీయజెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటలక్ష్మీ జెండాకు వందనం సమర్పించారు.

■ కర్నూలు (అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్ కార్యాలయంలో వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏడీఏ ఆర్.సాలురెడ్డి, ఆత్మ డీపీడీ శ్రీలత, సాంకేతిక ఏవో దస్తగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొండారెడ్డి బురుజు సమీపంలోని బహుళార్ధ పశు వైద్యశాలలో డిప్యూటీ డాక్టర్ హేమంత్‌కుమార్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలంలో డీడీ రాజశేఖర్, జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్రంలో ఏడీ డాక్టర్ రవిబాబు, సీ.క్యాంపు రైతుబజారులో ఎస్టేటు అధికారి హరీష్‌కుమార్, శివకుమార్, మార్కెటింగ్ శాఖ జిల్లా కార్యాలయంలో ఏడీ నారాయణమూర్తి, జిల్లా సహకార శాఖ కర్నూలు డివిజన్ కార్యాలయంలో డీసీఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ సహకార మార్కెటింగ్ సొసైటీ కార్యాలయంలో బిజినెస్ మేనేజర్ రాజేష్, కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఎంపిక శ్రేణి సెక్రటరీ జయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జాయింట్ కలెక్టర్, అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ నవ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

కర్నూలు (అర్బన్): మాజీ సైనికుల కార్యాలయంలో 25వ వార్డు కార్పొరేటర్ సి.సత్యనారాయణమ్మ, గడ్డం రామకృష్ణ (రిటైర్డ్ నేవీ), నేవీ జిల్లా సైనిక్ ఆఫీసర్ రత్నరూత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.

కర్నూలు(సెంట్రల్): స్వాతంత్ర ఫలాలు పేదలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి సూచించారు. జిల్లా కోర్టులో మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రధాన న్యాయమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి చిన్నారులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు జిల్లా జడ్జీలు పి.పాండురంగారెడ్డి, భూపాల్‌రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జీలు లీలా వెంకటశేషాద్రి, మల్లీశ్వరి, దివాకర్, వెంకటహరినాథ్, మేజిస్ట్రేట్ జ్యోష్నదేవి, సరోజమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కర్నూలు (హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తన సందేశాన్ని వివరించారు. వైద్య అధ్యాపకులు డాక్టర్ డి.చక్రవర్తి (జనరల్ సర్జరీ), డాక్టర్ టి.కుముద (గైనకాలజీ), డాక్టర్ పుండరీకాక్షయ్య (న్యూరో సర్జరీ), ఆసుపత్రి ఏడీ రమేష్ బాబు, ఇతర సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

■ కర్నూలు మెడికల్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ ఎగురవేశారు. వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన వైద్యులు, ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.

■ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ పి.శాంతికళ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

■ సెట్కూరు కార్యాలయంలో సీఈఓ పి.దీప్తి, బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి.రమేష్, గీతాంజలి నర్సింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ వసంతకుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

కర్నూలు కల్చరల్: రాయలసీమ యూనివర్సిటీలో ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ జాతీయ పతాకాన్ని ఎగుర వేసి సందేశమిచ్చారు. రిజిస్ట్రార్ డాక్టర్ విజయకుమార్ నాయుడు, ప్రిన్సిపాళ్లు కృష్ణారెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

■ డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఇన్‌చార్జ్ వీసీ పీఎస్‌షా వలి ఖాన్ ఆధ్వర్యంలో జాతీయ పతకాన్ని ఎగుర వేశారు. రిజిస్ట్రార్ లోకనాథతో కలిసి మొక్కలు నాటారు.

■ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో కార్యదర్శి ప్రకాష్, అటవీ శాఖ కర్నూలు సర్కిల్ కార్యాలయంలో డీఎఫ్‌ఓ శ్యామల, సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులు వినూషారెడ్డి, రామస్వామి జాతీయ జెండాను ఎగురవేశారు

■ సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు.

కర్నూలు (సిటీ): నగర శివారులోని జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎంలో జిల్లా రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ గురుమూర్తి సంస్థ పురోగతి గురించి వివరించారు. చైర్‌పర్సన్ డాక్టర్ విజయలక్ష్మి దేశ్‌మానే పద్మశ్రీ అవార్డుకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. విద్య, పరిశోధనల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

■ క్లస్టర్ యూనివర్సిటీ లీడ్ కళాశాలలు కేవీఆర్, సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలల్లో వీసీ ఆచార్య డీవీఆర్ సాయిగోపాల్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ డాక్టర్ వీవీఎస్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కాలేజీల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

■ లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో సీఈఓ గోపీనాథ్, కో–సీఈఓ సౌమ్య గోపీనాథ్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్ కమల్, అబ్బాస్ నగర్‌లోని రవీంద్ర విద్యాసంస్థల్లో వ్యవస్థాపకుడు జి.పుల్లయ్య, సోమిశెట్టి నగర్‌లోని హారిజాన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌లో చైర్మన్ ప్రదీప్ కుమార్, డైరెక్టర్ పావని, ఎ.క్యాంప్‌లోని మైపర్ ఫార్మసీ కళాశాలలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ జాతీయ జెండాను ఎగురవేశారు. చివరగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ అందరినీ ఆకట్టుకుంది.

కర్నూలు (అర్బన్): నేషనల్ లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో ఫోరం అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది వై.జయరాజ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. లాయర్స్ ఫోరం నాయకులు ఎ.మాదన్న, నిత్యజీవరాజు, జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి కబర్ధి



ట్రిపుల్ ఐటీ డీఎంలో జెండాను ఆవిష్కరిస్తున్న రిటైర్డ్ జడ్జి కాశీభట్ల శివప్రసాద్



ఆర్‌యూలో జెండాను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జ్ వీసీ ఎన్‌టీకే నాయక్



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేషనల్ లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ నాయకులు

భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథం

కర్నూలు (టౌన్): భారత రాజ్యాంగం అన్ని వర్గాల ప్రజలకు పవిత్ర గ్రంథం లాంటిదని నగర పాలక మేయర్ బీవై రామయ్య, కమిషనర్ రవీంద్రబాబు అన్నారు. ఆదివారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అదనపు కమిషనర్ కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఎస్‌ఈ రాజశేఖర్ పాల్గొన్నారు. అలాగే స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు జాతీయ జెండాను అవిష్కరించారు.



నగరపాలక కార్యాలయంలో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న మేయర్, కమిషనర్,

తేనీటి విందు

కర్నూలు (సెంట్రల్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదివారం సాయంత్రం అధికారులకు తేనీటి విందు ఇచ్చారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ విందుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఇన్‌చార్జ్ ఎస్పీ హుసేన్ పీరా, పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జేసీ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఇన్‌చార్జి డీఆర్వో వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్‌డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్‌డీఓ భరత్‌కుమార్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. బెస్ట్ ఎలక్ట్రానిక్ ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికైన కలెక్టర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించి అభినందించారు.



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు



బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జనరల్ మేనేజర్



విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న ఉర్దూ వర్సిటీ వీసీ పీఎస్ షా వలిఖాన్



మొక్కలు నాటుతున్న సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు



స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీఎస్‌డీఓ భూపతిరావు



తేనీటి విందుకు హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి



హాజరైన ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి

మోదీకి రైతులే బుద్ధి చెబుతారు

కర్నూలు(సెంట్రల్): రైతులను మోసం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి వచ్చే ఎన్నికల్లో వారే తగిన బుద్ధి చెబుతారని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఎండీ అంజిబాబు, ఎస్.మునెప్ప, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ స్పష్టం చేశారు. మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసిన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోదీ విఫలమయ్యారన్నారు. ఆదివారం అంబేడ్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాలు ట్రాక్టర్లు, ఆటోలు, స్కూటర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా కేంద్రంలో చలనం లేదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు.



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ

స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని చెప్పిన మోదీ పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తున్నా సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదన్నారు. రైతు సంఘాల నాయకులు ఎండీ ఆనంద్ బాబు, బి.నాగన్న, పోతుల శేఖర్, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి పాల్గొన్నారు.

30న 'పోతు గడ్డ' చిత్రం విడుదల

కర్నూలు కల్చరల్: 24 సినిమా స్ట్రీట్ ప్రొడక్షన్‌లో నిర్మించిన ఫ్యాక్షన్, ప్రేమ కథా చిత్రం 'పోతు గడ్డ' అని చిత్ర దర్శకుడు రక్ష వీరం చెప్పారు. ఆదివారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సినిమా విడుదల తేదీని చిత్ర యూనిట్ ప్రకటించింది. ˘ర్శకుడు మాట్లాడుతూ.. పరువు గొప్పదా?, ప్రేమ గొప్పదా? అన్న నేపథ్యంలో సినిమా సాగుతుందన్నారు. ఈ నెల 30వ తేదీన ఓటీటీ ఫ్లాట్‌ఫాంపై సినిమాను విడుదల చేస్తున్నామన్నారు. హీరో హీరోయిన్లు పృథ్వీ దండమూడి, విష్మయ శ్రీ మాట్లాడుతూ.. ప్రేక్షకులకు మంచి అనుభూతిని మిగిల్చేలా చిత్రం ఉంటుందన్నారు. చిత్రాన్ని ఆదరించి ప్రోత్సహించాలని విన్నవించారు. మాటల రచయిత కెంగార మోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నటులు నరేష్, శత్రు, ప్రశాంత్ కార్తీ, వెంకీ లింగం, తదితరులు పాల్గొన్నారు.

చిత్ర బృందానికి సన్మానం

పోతుగడ్డ సినిమా యూనిట్ సభ్యులను టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కళాకారులు సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. వారు మాట్లాడుతూ.. రాయలసీమ యాసను ప్రతిబింబిస్తూ సినిమా మొత్తం సాగడం అభినందనీయమన్నారు.



పోతు గడ్డ సినిమా బృందం

వీహెచ్‌పీ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలి



మాట్లాడుతున్న వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి

కర్నూలు కల్చరల్: వీహెచ్‌పీ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని వీహెచ్‌పీ క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మళ్ల సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీజీ గోపాల్ శెట్టి సమావేశ భవనంలో వీహెచ్‌పీ విశేష సంపర్క విభాగం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీహెచ్‌పీ ఏర్పాటై 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక, ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి గ్రామగ్రామాన వివరించాలన్నారు. వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో, ప్రధాన నగరాల్లో అన్ని వర్గాలతో కలిపి ఆత్మీయ సమ్మేళనాలను నెల నెలా నిర్వహించాలన్నారు. వీహెచ్‌పీ విశేష సంపర్క విభాగం రాష్ట్ర ప్రముఖ్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లక్కిరెడ్డి అమర సింహారెడ్డి, జిల్లా ప్రముఖ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచొక్కాల దళం కవాతు

కర్నూలు(సెంట్రల్): బీజేపీ కబంధ హస్తాల నుంచి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటామని సీపీఎం ప్రకటించింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అవమానపరిచేలా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఎర్రచొక్కాల దళం కవాతు నిర్వహించింది. జెడ్పీ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు కవాతు కొనసాగింది. అక్కడ నిరసన వ్యక్తం చేస్తూ.. వెంటనే అమిత్‌షా క్షమాపణ చెప్పాలని జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ డిమాండ్ చేశారు. నాయకులు ఎండీ ఆనంద్‌బాబు,పీఎస్ రాధాకృష్ణ,నారాయణ,రాముడు, అంజిబాబు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట డీసీసీ అధ్యక్షుడు కె.బాబురావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి పాతబస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ ఆనందబాబు పాత బస్టాండ్‌లోని సుర్జీత్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఎర్రచొక్కాలతో సీపీఎం నాయకుల కవాతు

నేడు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు తమ కాలనీలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వినతిపత్రం రూపంలో అందజేయవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కాటసాని ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి

కల్లూరు: దేవనగర్ సత్యనారాయణ స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు.కార్పొరేటర్ లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు హనుమంతురెడ్డి, తిరుమలేష్‌గౌడ్ వెంట ఉన్నారు.